జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 12-8-2025 పేజీలు : 9



# విద్యార్థుల సంక్షేమం విషయంలో

# రాజీ పడేది లేదు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి)ః గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ పేద విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదనీ, పేద విద్యార్థుల చదువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తున్నదని ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండలం చింతకుంట బాలికల గురుకుల పాఠశాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను పర్యవేక్షించారు. విద్యార్థుల కోసం వండిన ఆహారాన్ని దపరిశీలించారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా, దొడ్డు బియ్యం ఎందుకు పెడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

-గురుకులాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం-నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు...
-సన్నబియ్యంతో వండిన అన్నం విద్యార్థులకు పెట్టాలి-దొడ్డు బియ్యంతో వండి పెడితే ఊరుకునేది లేదు...
-గురుకులాల్లో విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం
-చింతకుంట గురుకుల పాఠశాల స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం
-గురుకులంలో మౌలిక వసతుల కల్పన.. సిబ్బంది నియామకానికి ప్రాధాన్యం
-ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-ఆకస్మికంగా చింతకుంట బాలికల గురుకుల పాఠశాల తనిఖీ
-దొడ్డుబియ్యం సరఫరాపై మంత్రి అడ్లూరి ఆగ్రహం

5



## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

2

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగపడాలి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, సహకార బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-11: రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కమాన్ పూర్ మండలంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని, 79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు.

మిగతా 4లో...

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి)ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఈనెల 14న కరీంనగర్‌లో 'బీసీ కదన భేరి' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు.



# బీసీ రిజర్వేషన్ కోసం బీఆర్ఎస్ కధన భేరి

- ఈనెల 14న కరీంనగర్‌లో సభ...
- హాజరుకానున్న కేటీఆర్బీసీలకు
- అవకాశాలిచ్చింది కేసీఆరే : గంగుల కమలాకర్
- కాంగ్రెస్ బూటకపు హామీలు : తలసాని శ్రీనివాస్

మిగతా 8లో...

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 11:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం ముస్యాల గ్రామానికి చెందిన ఆవునూరి పద్మ తమ ఇండ్లు శిథిలావస్థలో ఉందని తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త రామన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిబంధనలకు వ్యతిరేకంగాఅనుమతులులేకుండానిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలకుర్తి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు సర్వే



నెంబర్ 503 లోని ప్రభుత్వ భూమిలో పంపు కట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు వారికి ఆరోగ్యం యొక్క విశిష్టతను తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని తద్వారా వారు ఆరోగ్యంగా ఉంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు నిర్వహించినటువంటి నులిపురుగుల నివారణ మాతల పంపిణీ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు



ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా వారికి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చడం ఈ కాలంలో ఒక గొప్ప సవాలుగా మారిందని వారు తెలుపుతూ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో పౌష్టికర ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని తద్వారా వారు చదువు పట్ల ఆసక్తి కనబరచడమే కాకుండా అందులో రాణించడం సులభతరం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అవగాహన లేమి వలన రోగాల బారిన పడటం చాలా విచారకరమని ఇటువంటి సందర్భాల్లో తప్పనిసరిగా ప్రభుత్వంతో సమన్వయపరిచి విస్తృతంగా అవగాహన కల్పించాలని వారు కోరారు.ఈ మాత్రల ద్వారా విద్యార్థులకు శరీరం యొక్క రోగ నిరోధక వ్యవస్థను విస్తరింప చేయవచ్చని, అంటువ్యాధులను చికిత్స చేయడానికి ఉపయోగపడతాయని వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమని మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పిల్లల యొక్క ఆరోగ్యం పట్ల దృష్టి సారింప చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి బి.ఎన్.రావు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**కరీంనగర్ బ్యూరో ,ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** ద్విచక్ర వాహనం వెళ్తూ ప్రమాదానికి గురైన ఓ నిరుపేద కు తక్షణ వైద్య ఖర్చులకు డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ 25 వేల చెక్కును అందించారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి కి చెందిన కనుకుంట కుమార్ 40 ఆటో డ్రైవర్ గా పని చేస్తూ భార్యాబిడ్డల్ని పోషించుకుంటున్నాడు. ఆగస్టు 2న సొంత పనులపై ద్విచక్ర వాహనంపెద్దపల్లి వెళుతుండగా మార్గమధ్యంలో కుక్కల అడ్డుగా రావడంతో వాటిని తప్పించబోయి రోడ్డుపై పడిపోయాడు అతని వెన్నుపూస విరిగింది.బాధిత కుటుంబ సభ్యులు ఫౌండేషన్ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న డా. బిఎన్ రావు ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుణ్ణి సోమవారం పరామర్శించి తక్షణ సహాయం కింద సోమవారం కుమార్ భార్య భాగ్య కు రూ 25 వేల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ సంజీవ్ తదితరులు ఉన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో పంద్రాగస్టు వేడుకలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేయాలని, వర్షాలు కురుస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకూ తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఎన్నారై సహాయం

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



**రామడుగు,ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):** రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై శ్రీనివాస్ మంచి మనసును చాటుకున్నాడు.గ్రామానికి చెందిన సిరిపురం అనంతలక్ష్మి నిరుపేద కుటుంబస్తులకు గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది.కట్టుకోవడానికి డబ్బులు లేక దాఖల కోసం ఎదురు చూడగా ఎన్నారై బాలసాని శ్రీనివాస్ తన ఎన్నారై మిత్రుల ద్వారా 90 వేల రూపాయలు సేకరించి అనంతలక్ష్మి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచినందుకుగాను గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.గతంలో సైతం అనంతలక్ష్మి కుమారుడైన రాజమల్లు బాల్యమిత్రులు నిత్య అవసరాల కోసం 15 వేల ఆర్థిక సహాయం చేసిన విషయం తెలిసిందే..

## అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి చొప్పదండి విండో

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, ఆగస్టు11(ప్రజా జ్యోతి):**
చొప్పదండి సింగిల్ విండో అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్న 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ కు సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్ ద్వారా రోజుకి 4500 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుందని, ఉత్పత్తి అయిన కరెంటును ప్రత్యేక లైన్ ద్వారా చిట్యాల పెల్లిలోని సబ్ స్టేషన్కు పంపించడం జరుగుతుందని డిడిఎం జయప్రకాష్ ఎమ్మెల్యేకు వివరించారు. దీని ద్వారా సంఘానికి సంవత్సరానికి రు. 50 లక్షల ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నాబార్డ్ ద్వారా ఇంకా ఏమేం పథకాలు అందిస్తున్నారో నాబార్డ్ డీడీఎంను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కొడిమ్యాల మండలంలోని సహకార సంఘాలకు గోదాములు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెల్మా మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంఘాల ఏర్పాటులో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి

**అర్హులైన మహిళలు, వృద్ధమహిళలు, దివ్యాంగులు కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించండి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** అర్హులైన మహిళలు, వృద్ధమహిళలు, దివ్యాంగులు కిషోర బాలికలను నూతనంగా స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలని ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మహిళలను, వృద్ధులు, దివ్యాంగులు.. కిషోర బాలికలను సంఘాలలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డి.పి.యంలు, ఏ.పి.యంలు, సి.సిలు, మండల సమాఖ్య పతాధికారులకు అవగాహన.. శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంఘాలలో లేని వారిని గుర్తించుటకు సర్వే చేయాలని సూచించారు. ఈ సర్వే ఆధారంగా మహిళలను కొత్త సంఘాలుగా లేదా పాత సంఘాలలో చేర్పించడం, సదరం జాబితా, చేయుత పెన్షన్ జాబితా ఆధారంగా 60సం"లు పైబడిన అర్హత గల వారితో వృద్ధుల సంఘాలను, దివ్యాంగులతో దివ్యాంగుల సంఘాల ఏర్పాటు చేయాలని సూచించారు. 15 నుండి 18 సం"ల బాలికలతో కిషోర బాలికలతో సంఘాల ఏర్పాటును ఈ నెల చివరి తేదిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిరక్ష్యరాసులైన వారిని సర్వే ద్వారా గుర్తించి వారి వివరములను ఉల్లాస్ అప్ నందు నమోదు చేయించడం జరుగుతుందనీ, ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థాయిలో ఉన్న జిల్లాను ప్రథమ స్థాయిలోకి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ ద్వారా సర్వే ఆధారంగా అర్హత గల వారితో ఎస్ఎస్సి ఇంటర్ చదివేలా ప్రోత్సహించి వారితో రిజిస్ట్రేషన్ అడ్మిషన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి. శ్రీధర్, జె. రవి కుమార్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డి.పి.యంలు, ఏ.పి.యంలు, సి.సిలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మండల సమాఖ్య పతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ కేసులపై సమీక్ష

**-రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ జరిపిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో జిల్లాకు సంబంధించి జరిపిన అన్ని రకాల వాహనాల కేసుల గురించి జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ , మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ కార్యాలయ నిర్వాహకురాలు కల్పన జరిపిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో తెలిపిన వివరాలు జిల్లా నుంచి మొత్తం 293 కేసులు రాయడం జరిగిందన్నారు. అందుకుగాను రాష్ట్ర రవాణా శాఖ నిర్ణయించిన 64 లక్షల రూపాయలు 100 శాతం గా నియమించారు. దీనికి గాను టాక్స్ మరియు పెనాల్టీ కాంపౌండింగ్ ఫి ద్వారా మొత్తంగా 96,96,465 టాక్స్ ఫెనాల్టీ రూపేణా 151 శాతంగా వసూలు చేశామని తెలిపారు. అలాగే ఇంకా టాక్స్ కట్టని సరుకు రవాణా వాహనాలు ట్రాక్టర్ ట్రైలర్ ఇతర వాహనాలు 5088 వాహనాలు ఉన్నట్టు. ఈ వాహనాలు మీ స్వంతంగా టాక్స్ కట్టుకుంటే ఎలాంటి పెనాల్టీ లేకుండ కట్టాల్సి ఉంటుందని, రవాణా శాఖ అధికారులు పట్టుకుంటే 200 శాతం ఫైన్ తో కట్టాల్సి ఉంటుందని. సరుకు రవాణా వాహనాలు తప్పని సరిగా భీమా, కాలుష్య నియంత్రణ పత్రాలు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే పదిహేను సంవత్సరాలు పూర్తి ఐన స్వంత పనులకు వాడే ద్విచక్ర వాహనాలు, స్వంత కార్ లు విధిగా గ్రీన్ టాక్స్ వాహన భీమా వాహన కాలుష్య పత్రాలతో మీ స్వంత వాహనాలను పురుద్ధరణ చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు .పై విషయాన్ని రాష్ట్ర రవాణా కామిషనర్ సురేంద్ర మోహన్ కి తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్



**గోదావరిఖని , ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**
మద్యంసేవించడం,పాను,గుట్కా,సిగరెట్లు క్రయించడం,అస్తవ్యస్త పార్కింగ్ ఇవిగోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నిత్యం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఎంఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అనేక ఇబ్బందులు,సమస్యలు ఎదురవుతుంటే విద్యార్థులు విద్య అభ్యసించి భావి భారత పౌరులుగా ఎలా ఎదుగుతారని ప్రశ్నించారు. కాలేజీలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు బహిరంగ ప్రదేశాల్లో విద్యార్థినిలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వాలు విద్యాసంస్థలను నిర్మించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తుంటే గోదావరిఖని జూనియర్ కళాశాలలో మాత్రంఅందుకువిరుద్ధంగా నడుస్తుందని ఆరోపించారు. ఇలాంటి వాతావరణంలో కళాశాల కొనసాగితే విద్యార్థులు పక్కదారి పట్టి అసాంఘికశక్తులుగామారేప్రమాదంఉందనిహెచ్చరించారు. వెంటనే సంబంధిత అధికారులు దృష్టి పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని,వీలైనంత తొందరగా హోల్ సెల్కూరగాయలమార్కెట్నిఅక్కడినుండి తరలించాలని,కాలేజీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర



**కోనరావుపేట:ఆగస్టు.11(ప్రజా జ్యోతి):**
రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాలనుసారం హర్ ఘర్ తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు కొనరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో గాంధీ విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి భారతదేశంలో జాతీయ భవన పెంపొందించడానికే యువకులలో దేశ భక్తి నీ కలిగివుండాలనీ ప్రజల్లో చేతన్య భావం పెంపొందించడం కోసమే హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించాలానే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ తీరంగా యాత్ర చేపట్టారని అన్నారు. స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల,జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంపొందించాలని అన్నారు ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం హర్ ఘర్ తిరంగ్ ప్రోగ్రాం కన్వీనర్ పురుషోత్తం మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,ఎడ్ల సుధాకర్ ,చీకటి మధు , మండల కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, మండల కోశాధికారి వెలుపుల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ అధ్యక్షులు బోయిని నర్సయ్య, శంకర్ నాయకులు జింక వెంకటి, జవ్వాజి తిరుపతి గౌడ్ బొల్లారం తిరుపతి,మోతుకు మోహన్, దుర్గం తిరుపతి, ముష్కం శ్రీనివాస్, తీగల రవీందర్ పాల్గొన్నారు.

# కుల సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉగ్గే కుమార్**



**రామగిరి, ఆగస్ట్ 11 (ప్రజాజ్యోతి) :** పురుగిరి క్షత్రియ పెరిక కుల సంఘం అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని సెంటినరీ కాలనీ శాఖ నూతన అధ్యక్షుడు, రాజాపూర్ మాజీ సర్పంచ్ ఉగ్గే కుమార్ తెలిపారు. గురువారం సెంటినరీ కాలనీలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్గే కుమార్ మాట్లాడుతూ, “కుల సంఘం ఐక్యంగా ఉంటేనే సభ్యులందరి సమగ్ర అభివృద్ధి సాధ్యం. పేద కుటుంబాలకు సహాయం చేసి, ప్రతి ఒక్కరి పురోగతికి తోడ్పడతాను” అని హామీ ఇచ్చారు.
తన నియామకానికి సహకరించిన సంఘ పెద్దలు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నులి పురుగుల నివారమాత్రలు పంపిణీ



**కోనరావుపేట:ఆగస్టు.11(ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలోని 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా ఆల్బెండజల్ మాత్రలను వేయించరూ, ఈ మాత్రలను వేయడం వలన కడుపులో ఉన్న నులిపురుగులను నివారించడం కొరకు వేయడం జరుగుతుందనీపిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం వలన రక్తహీనత, నీరసం ,మానసిక ఎదుగుదల లోపించడం ,జరుగుతుందనీ తెలిపారు పిల్లలు పరిశుభ్రంగా,ఉండటం ఆహారం తినేముందు మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు ఏదైనా అనారోగ్య కారణాల వలన పిల్లలు ఈరోజు మాత్రలను వేసుకొని యెడల ఈనెల 18 న వేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలోఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగపడాలి

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు**

**- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, సహకార బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-11:** రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కమాన్ పూర్ మండలంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని, 79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,కమాన్ పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, కమాన్ పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వారా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో 70కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**ఇల్లందకుంట,ఆగస్టు11 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేశామని ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తులసి దాస్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు.. ఇందులో భాగంగా1-5 పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో 6-19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేశమన్నారు.. ఆహారము, కలుషిత పదార్థాలు తినడము వీటివల్ల పొట్టలో పరాన్న జీవులు ఏర్పడి నట్టలుగా మారే అవకాశం ఉంటుందన్నారు... దీనివల్ల పిల్లల పోషకాహార సమస్యలోపము ఏర్పడి రక్తహీనత సంభవించే అవకాశం ఉంటుందని తెలిపారు.తద్వారా పిల్లలు పాఠశాల హాజరు తగ్గే అవకాశం ఉంటుంది... ఇలాంటి వాళ్లు తరచూ కడుపునొప్పి విరేచనాలు సమస్యలతో బాధపడుతుంటారు.. ఈ ఆల్బెండజోళ్ళు మాత్రం తీసుకుంటే 100% సురక్షితంగా ఉంటారని అన్నారు.వీటి వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఈ మాత్రలు వేసుకుకొని వారికి మళ్ళీ ఆగస్టు18న ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తులసి దాస్ డాక్టర్ కళ్యాణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్, శ్యామల, రోజా రాణి ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిధుల మంజూరుకు వినతి

**చొప్పదండి, ఆగస్టు 11(ప్రజా జ్యోతి):** చొప్పదండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు తగిన నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కడారి గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కళ్ళపెల్లి అరవింద్, మాజీ కౌన్సిలర్ కొత్తూరు మహేష్, పట్టణ కోశాధికారి కొత్తూరు దినేష్, తోడేటి రత్నం, కల్లేపల్లి కనకయ్య, కనకం శ్రీనివాస్, కొత్తూరు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖనిలో నేషనల్‌డి వార్మింగ్ డే వేడుకలు

**గోదావరిఖని , ఆగస్టు 11(ప్రజాజ్యోతి):** గోదావరిఖనిలో నేషనల్ డి వార్మింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నేషనల్ డి వార్మింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ.జై కిషన్ ఓఝా మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగుల పై అవగాహన ఉండాలని,వీటి వ్యాప్తి నుండి తప్పించుకోవడానికి పాదరక్షలు ధరించాలని తెలిపారు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను విద్యార్థులకు పంపిణీ చేశారు.జంతు శాస్త్ర విభాగాధిపతి డా.కిరణ్మయి మాట్లాడుతూ నులిపురుగులు,నట్టల నివారణకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యం జరిగిన ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగ అధిపతి సవిత,డా. శారద,ప్రత్యూష,విద్యార్థులు పాల్గొన్నారు.



## సన్న వడ్ల బోనస్ ఇవ్వాలి



**కొనరావుపేట: ఆగస్టు.11(ప్రజా జ్యోతి):** యాసంగి లో పండించిన సన్న వడ్లకు బోనస్ డబ్బులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన కోనరావుపేట రైతులు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం తెలిపిన సన్న వడ్ల పంటను పండించి మూడు నెలలు కావస్తున్న మాకు రావాల్సిన బోనస్ డబ్బులు ఇంతవరకు రాలేదని ఖరీఫ్ పంటల పెట్టుబడుల ఖర్చులు ఎక్కువగా ఉన్నందున ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు ప్రభుత్వం తెలిపిన రకాలను మేము పంట వేసి పండించమని మాకు దిగుబడి చాలా తక్కువగా రావడం వలన సన్న వడ్లు పండించి నష్టపోగా బోనస్ డబ్బులు కూడా రాలేదని అన్నారు ప్రభుత్వం వెంటనే బోనస్ డబ్బులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.

## విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**ఇల్లందకుంట,ఆగస్టు11 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తుల పై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... ఆగస్టు3న అదివారం పై అధికారుల ఉత్తర్వుల మేరకు సీనియర్ అసిస్టెంట్ వేమగంటి అనిల్ కుమార్, అటెండర్ గోస్కుల రాకేష్ తహశీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు గట్టు సాయిరాం, పసునూటి శివ తహశీల్దార్ కార్యాలయం లోపలికి వచ్చి అదివారం సెలవు రోజున ఎందుకు ఆఫీస్ లో పని చేస్తున్నారు అని బెదిరించి వారి పైకి కొట్టడానికి వచ్చి తీవ్ర పదజాలం తో దూషించి వారి విధులకి ఆటంకం కలిగించినారని అన్నారు. మళ్ళీ ఆగస్టు5న కార్యాలయమునకు వచ్చి వారి పై దుర్భాషలాడుతూ ఇబ్బందికి గురి చేసినారని సోమవారం పోలీస్ స్టేషన్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లుకు మొదటి విడతగా ఒక లక్ష జమ

**-కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారురాలు**



**ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు11 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారురాలుకు రూ. ఒక లక్ష తమ అకౌంట్లో జమ కావడంతో ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు లింగాల శ్యామల భర్త రామచంద్రం ఇల్లు మొదలుపెట్టి బేస్మెంట్ లెవల్ పూర్తి చేసి సంబంధిత అధికారులకు తెలిపి ఆన్లైన్ పూర్తి కావడంతో సోమవారం ఆమె అకౌంట్లో మొదటి విడతగా లక్ష జమ చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థుల సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదు

**-గురుకులాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం-నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు...**

**-సన్నబియ్యంతో వండిన అన్నం విద్యార్థులకు పెట్టాలి-దొడ్డు బియ్యంతో వండి పెడితే ఊరుకునేది లేదు...**

**-గురుకులాల్లో విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం**

**-చింతకుంట గురుకుల పాఠశాల స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం**

**-గురుకులంలో మౌలిక వసతుల కల్పన.. సిబ్బంది నియామకానికి ప్రాధాన్యం**

**-ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ద-ఆకస్మికంగా చింతకుంట బాలికల గురుకుల పాఠశాల తనిఖీ**

**-దొడ్డుబియ్యం సరఫరాపై మంత్రి అడ్లూరి ఆగ్రహం**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి):** గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ పేద విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదనీ, పేద విద్యార్థుల చదువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తున్నదని ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట బాలికల గురుకుల పాఠశాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను పర్యవేక్షించారు. విద్యార్థుల కోసం వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా, దొడ్డు బియ్యం ఎందుకు పెడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అధికారులు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం సరైనది కాదన్నారు. గత 15 రోజులుగా దొడ్డు బియ్యం అన్నం వడుతున్నారని ప్రిన్సిపాల్ మంత్రికి ఫిర్యాదు చేశారు. వెంటనే కరీంనగర్ డి ఎస్ ఓ తో మంత్రి ఫోన్లో మాట్లాడి వివరాలు కనుక్కున్నారు. గురుకులానికి సరఫరా చేసిన దొడ్డు బియ్యం వెంటనే మార్చాలని ఆదేశించారు. పేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం ఏంటని డిఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ విషయంపై సివిల్ సప్లయిస్ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ తో మంత్రి ఫోన్లో మాట్లాడారు. రెండురోజుల్లో ఈ సమస్య పరిష్కారం చేయాలనీ కమిషనర్ కు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు దొడ్డు బియ్యం సరఫరా చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఇలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో మెస్ పరిసరాలు మెరుగు పరచాలని, శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. మెస్ వద్ద అదనపు వాటర్ ప్లాంట్ నిర్మించాలని, వారంలో స్టీల్ వంట పాత్రలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.వారం రోజుల్లో స్కూల్ పరిసరాలు కబ్జాకాకుండా ప్రహరీ నిర్మాణానికి , క్యాంపస్లో ఎలెక్ట్రిషియన్ నియామకానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థుల తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. పిల్లలకు బాస్కెట్ బాల్ కోర్ట్, మైదానం అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమంలో రాజీ పడేది లేదని, తమ సీఎం, ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పిల్లలతో కలిసి మంత్రి భోజనం చేశారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు, తమ దృష్టికి తీసుకురావచ్చని మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు.



# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు-11:-** ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలలోని 7వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవడం కూడా రావాలని ఆ దిశగా మన బోధన ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో గేట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట హెడ్మాస్టర్ నరసింహా రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుంది

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 11:** కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస పాఠశాలలో ఆల్ ఇండియా దమ్మిక కాయ్ కరాటే ఫెడరేషన్ శితోరియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కరాటే గ్రేడింగ్ టెస్ట్ ని తెలంగాణ స్టేట్ స్టైల్ చీఫ్ ప్రసన్న కృష్ణ పర్యవేక్షణలో చీఫ్ కల్వల రమేష్ అధ్యక్షతన పోటీలను నిర్వహించారు విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించి వారిలో 55 మంది విద్యార్థులకు గ్రీన్ బెల్ట్ ఐదుగురు విద్యార్థులకు బ్రౌన్ బెల్ట్ లకి అర్హులుగా గుర్తిం చారు మలేషియా జరగబోయే అంతర్జాతీయ కరేటే పోటీలకు నలుగురు విద్యార్థులను తయారు చేయాలని సూచించారు అనంతరం విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లను మాజీ ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణి సదయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ప్రిన్సిపాల్ కోట సదయ్య డైరెక్టర్ గుర్రం దివాకర్ ఉపాధ్యాయులు పి శ్వేత డి స్వాతి ఎం శ్రీలేఖ కె అర్చన బి శ్రావణి పి మానస కె అశోక్ బి క్రాంతి నరేష్ రాజేశ్వరి స్వరూపలతోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్స్ చైర్మన్ ను పరామర్శించిన మంత్రి,ఎమ్మెల్యే



**కొడిమ్యాల,ఆగస్ట్ 11,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం జరిగిన కాంగ్రెస్ నాయకుడు ఫ్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు తల్లి హత్య సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.కాగా సోమవారం బాధిత కుటుంబాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల లింగయ్య,నాయకులునారాయణగౌడ్,గాజులశంకర్,తాళ్లపెల్లిఅంజయ్య,చిర్రచింటు,అంతడుపులజలెందర్,తిరుమలేష్,పలువురు మల్యాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### ౼బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.

### ౼జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్.

**జగిత్యాల టౌన్,ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.



సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు11 (ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఓజూ ఆంజనేయులు కు 50వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండు చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవడానికి పనిచేస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ ని పదివేల రూపాయలకు పెంచడం జరిగిందని అదేవిధంగా నిరుపేదల వైద్యం కోసం మూడు లక్షల వరకు ఎల్ఓసి కూడా అందజేయడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు, అల్మాస్పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నేరెళ్ళ శ్రీనివాస్ కు 40,000 రూపాయల చెక్కు ను అందజేశారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ చెట్టిపల్లి బాలయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సొనవేణి రాజయ్య ,సీనియర్ నాయకులు సిరిసిల్ల సురేష్ ,పెద్దూరి పర్శరములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిమ్మిడి అశోక్ జన్మదిన వేడుకలు

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 11:** ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ సమతా గ్రంథాలయంలో సమతా సైనిక్ దళ్ ఎన్టీపీసీ పట్టణ ఉపాధ్యక్షులు జిమ్మిడి అశోక్ జన్మదిన వేడుకలను సమత సైనిక్ దళ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సమతా గ్రంథాలయం నిర్వాహకురాలు దుర్గం ప్రమీల, సమతా ఫౌండేషన్ సభ్యులుముడి మడుగుల సురేష్. చీమల ఆనంద్.జిమ్మిడి శాంతి కుమార్. తదితరులు అశోక్ ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అశోక్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఇలాగే ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు అనంతరం అశోక్ మాట్లాడుతూ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు



జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సభ్యులంతా ఐకమత్యంతో ఉంటూ కష్ట, నష్ట, సుఖ దుఃఖాల్లో పాలుపంచుకోవాలన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన హనుమాన్ పేట గ్రామస్తులు

**జగిత్యాల టౌన్,ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో హన్మజీపేట్ గ్రామ ప్రజలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి నికలిసి హన్మజీపేట్ గ్రామంలోని గుట్టకు ఆన్ లైన్ టెండర్ నిర్వహిస్తున్నారు మట్టి త్రవ్వకం మొదలు పెడితే సంపద కోలిపోవడంతో పాటు పర్యావరణం పాడవుతుంది కాబట్టి మా గ్రామలను పర్యవరణం నుండి కాపాడాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి గుట్టలు పుట్టలు మనకు సంపదగా ఆస్తులుగా భావించాలి పర్యావరణం ప్రధానం మట్టి అవసరమే కానీ దానికి గుట్టలు తవ్వడమే మార్గం కాదు అన్నారు వరద కాలువ మట్టి దశాబ్ద కాలం వాడిన తరగని మట్టి ఉంది



అన్నారు.ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకుళ్తానని అన్నారు జీవన్ రెడ్డి.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగిత్యాల టౌన్ , ఆగస్ట్11, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని సెక్షన్ 1 పరిధిలో గల క్రింది ప్రాంతాల్లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు దృష్ట్యా 2025 ఆగస్ట్ 12 మంగళవారం రోజున ఉదయం 10:00 నుండి ఉదయం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును జగిత్యాల పట్టణంలోని వెంకటాద్రి నగర్,నవ దుర్గా నగర్ గోవిందపల్లి భాగ్య నగర్ ఆర్పిసి నగర్, గణేష్ నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కాబట్టి వినియోగదారులు సహకరించ గలరు అని కే.గంగారాం డివిజనల్ ఇంజినీర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

## పిల్లలు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**తంగళ్ళపల్లి ,ఆగస్టు 11 :(ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నీ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నులి పురుగుల మాత్రల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడుతూ 1వ సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరి ఆరోగ్యాన్ని కాపాడడానికి ,పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందినీ ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగేలా చూసుకోవాల్సిందిగా ఆదేశించరు. నులిపురుగులు బహిరంగ మలవిసర్జన, పిల్లలు మట్టిలో పాదరక్షలు లేకుండా ఆడుకున్నప్పుడు లేదా చేతులు కడుక్కోవడం మరిచిపోయినప్పుడు పేగు పురుగులు, గుడ్లు శరీరంలో పెరిగి అనారోగ్యం కలిగిస్తాయని ఈ నులిపురుగులు కడుపులో ఉండటం వల్ల కడుపు నొప్పి వికారము వాంతులు విరోచనాలు, ఆకలి లేకపోవడం, బలహీనత, రక్తహీనత, తగ్గడం, పోషకాహార లోపం, శరీరక మానసిక అభివృద్ధి మందగించడం లాంటి లక్షణాలు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగాలని , 1 సంవత్సరం నుంచి19 సంవత్సరాల వయసు గల అందరు పిల్లలకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల మాత్రలను పాఠశాల పిల్లలు పరిశుభ్రమైన చేతులతో



ఆల్బెండజోల్ మాత్ర పరిశుభ్రమైన నీటితో మింగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా కోరారు. చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఇంకా మిగిలిపోయిన పిల్లలకు 18 తేదీ మ్యాప్ డే రోజు ఆల్బెండజోల్ మాత్రను మింగించవలసిన ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆరోగ్య సిబ్బందికి ఈ సందర్భంగా సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత , డాక్టర్ దీప్తి, ఏఎన్ఎం ప్రమీల, జ్యోతి,మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్ : ఎల్లారెడ్డిపేట సి ఐ శ్రీనివాస్ గౌడ్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు11 (ప్రజా జ్యోతి):** వీర్నపల్లి మండలంలోని రంగంపేట గ్రామ శివారులోని జంపన్న చెరువు సమీపంలో గంజాయి కలిగి వున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు వారి వద్ద 50 గ్రాముల గంజాయినీ స్వాదీనం చేసుకున్నట్లు ఎల్లారెడ్డిపేట సి ఐ బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ మండలం పందిమడుగు గ్రామానికి చెందిన మలావత్ రామ్ కుమార్,వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తండా కు చెందిన ప్రస్తుత నివాసి రాగుడు గ్రామ సమీపంలోని రంగినేని ట్రస్ట్ బాలాజీ నగర్ కు చెందిన బానోతు అజయ్, వీర్నపల్లి



మండలం సీతారాం నాయక్ తండాకు చెందిన బానోతు అజయ్ కుమార్, అదే తండాకు చెందిన ప్రస్తుత నివాసి అజ్మీరా సాయి విశాల్ ను అరెస్ట్ చేశామని సి ఐ తెలిపారు.జల్సాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తూ అధిక ఆదాయం కొరకు నిజామాబాద్ పట్టణానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులకు గంజాయి విక్రయించడానికి రంగంపేట జంపన్న చెరువు వద్దకు రాగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ చేయగా కోర్టు నిందితులను జైలుకు పంపించినట్లు సి ఐ తెలిపారు.గంజాయి విక్రయంలో చాకచక్యంగా వ్యవహరించిన వీర్నపల్లి ఎస్ ఐ వేముల లక్ష్మణ్ ను పోలీస్ సిబ్బంది నీ సి ఐ అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

## 5 లక్షలతోని మొదటి విడతలో 3500 ఇండ్లు మొదటి విడతలో కడుతున్నాం

**జగిత్యాల,ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట తిమ్మాపూర్ జాభితపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు.గతంలో 2004 - 2014 మధ్య కాలంలో ఆనాడు ఉమ్మడి



లేని వారికి ఇండ్ల నిర్మాణ కార్యక్రమం జరుగుతుంది.5 సంవత్సరాలలో అందరినీ ఒక ఇంటివారిని చేయాలని సంకల్పంతోని ప్రభుత్వం ముందుకు పోతుంది.వచ్చే ఐదు లక్షలు నిర్మాణాత్మకంగా ఆర్భాటాలకు పోకుండా ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకోవాలి అన్నారు.రేషన్ కార్డు

రాష్ట్రంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా రాష్ట్రంలో ఎక్కడ అయిన గాని నిరుపేద వర్గాలు ఇల్లు లేని వారు ఎవరైనా గాని రాజకీయాలకు అతీతంగా స్యాచిరేషన్ ప్రాతిపదికన అందరికీ ఇళ్లు వచ్చే విదంగా కార్యక్రమాన్ని అమలు చేసింది.గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రకటనలకే పరిమితం కావడం అమలులో మనకు ఎక్కడ కూడా గోచరించలేదు.రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాస్తవంగా గత ప్రభుత్వం 3 లక్షలు ఇస్తా అని అన్నది 3 లక్షల మంజూరు తోని మంజూరు పత్రాలు కూడా ఇచ్చారు అవి అమలు కాలేదు.ఈ రాష్ట్రం పెరిగిన నిర్మాణ వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని 3 లక్షల స్థానంలో 2 లక్షలు పెంచి 5 లక్షలు మంజూరు చేశాం.5 లక్షలతోని మొదటి విడతలో 3500 ఇండ్లు మొదటి విడుతలో కడుతున్నాం రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు వస్తాయి.ఇది కేవలం ఆరంభం మాత్రమే దశలవారీగా ఇండ్లు

ప్రక్రియ గత దశాబ్దా కాలంలో రేషన్ కార్డు మంజూరు చేపట్టడం జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరు అయిన గాని అర్హత ప్రాతిపదికన మంజూరు చేశారు. గత ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తే అమ్ముకునేవారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మనం తినే రకంగా బియ్యం ఉండాలి అని సన్న బియ్యం పంపిణీ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది.ఇల్లు లేనటువంటి నిరుపేద వర్గాలను గుర్తించి నిర్మాణ కార్యక్రమాలు ఆరంభింప చేయడానికి కార్యక్రమం

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు రూ.1 కోటి 50 లక్షల సీఆర్ఆర్ గ్రాంట్ నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...మెరుగైన రవాణా సదుపాయాలు ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ ఆర్అండ్ బీ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నట్లు చెప్పారు. నెలరోజుల్లోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే, కదంబాపూర్ లోని వివేకానంద విగ్రహం నుండి కనుకుల చౌరస్తా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు డి. దామోదర్ రావు, పన్నాల రాములు, మాజీ సర్పంచ్ కోడెం అజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

## ఎస్ ఐ రాహుల్ రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు11 (ప్రజా జ్యోతి):**ఎల్లారెడ్డిపేట మండలంలోని



గొల్లపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సాయి కిరణ్ కు వ్యవసాయ బోరు మోటారు రిపేరు చేయడానికి వచ్చిన నీరటి శ్రీనివాస్ ద్విచక్ర వాహనం దొంగిలించిన బానోతు తిరుపతి అనే వ్యక్తి నీ అరెస్ట్ చేసి రిమాండ్ చేయగా సిరిసిల్ల కోర్టు మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సాయి కిరణ్ సంబంధించి రాజన్నపేట గ్రామ శివారులోని వ్యవసాయ బావివద్ద ఏర్పాటు చేసిన బోర్ మోటారు రిపేర్ కు రాగా అట్టి మోటారు రిపేర్ చేయడానికి తంగళ్ళ పల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన నీరటి శ్రీనివాస్ కు చెందిన బైక్ ను ఈ నెల 8 న గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టగా అట్టి బైక్ ను సిరిసిల్ల మండలం చిన్న బోనాల గ్రామానికి చెందిన బానోతు తిరుపతి దొంగిలించినట్లు గుర్తించి అతనినిఅరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామని సిరిసిల్ల కోర్టు నిందితుడు బానోతు తిరుపతికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.

## రైతులను బలోపేతం చేసే
# దిశగా పటిష్ట చర్యలు

**-గ్రీన్ ఎనర్జీ పాలసీ క్రింద పెద్దపల్లి జిల్లాలో పి.ఏ.సి.ఎస్ ద్వారా 4 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి**

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-11:**

రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చొప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐ కు పంపాలని మంత్రి సూచించారు. సహకార శాఖ లో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటే కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# బీసీ రిజర్వేషన్ కోసం బీఆర్ఎస్ కధన భేరి

**-ఈనెల 14న కరీంనగర్‌లో సభ...**

**-హాజరుకానున్న కేటీఆర్బీసీలకు అవకాశాలిచ్చింది కేసీఆరే : గంగుల కమలాకర్**

**కాంగ్రెస్ బూటకపు హామీలు : తలసాని శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఈనెల 14న కరీంనగర్‌లో 'బీసీ కదన భేరి' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు.బీసీలకు అవకాశాలిచ్చింది కేసీఆరే: గంగుల కమలాకర్మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శించారు.కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా?అని ప్రశ్నించారు. వంద మంది ఎంపీలు ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. 'బీసీలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్టీసీ చైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బీసీలకే అవకాశం ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బీసీలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.**కాంగ్రెస్ బూటకపు హామీలు:** తలసాని శ్రీనివాస్మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ%ొ% తాము అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు గురుకులాలు ఏర్పాటు చేసి, కులవత్తులకు వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు.

**బీసీల గొంతు నొక్కే కుట్ర:** మధుసూదనచారిశాసనమండలి పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బీసీల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీసీలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు చెప్పారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడమే ఏకైక మార్గమని చెప్పారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బీసీల సంఖ్యను తక్కువగా చూపారని విమర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మాత్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బీసీల రిజర్వేషన్లు పెంచితే కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లి అడ్డుకున్న విషయం ప్రజలకు తెలుసని చెప్పారు.సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు మధుసూదనచారి, బండ ప్రకాష్, ఎల్.రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినరు భాస్కర్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కష్ణమోహన్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్‌బాబు, విద్యాసాగర్‌రావు, కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, కరీంనగర్, సిరిసిల్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

**కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య**

**కోనరావుపేట:ఆగస్టు.11(ప్రజా జ్యోతి):**
రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్లో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. మార్కెట్ కమిటీ లో అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ, గేట్స్, పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి కి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు సరిపడా యూరియా ను ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి లింగయ్య ఎం ప్రభాకర్ రెడ్డి, వి వెంకన్న మల్లారెడ్డి ఎన్ ప్రభాకర్ రెడ్డి వాల్యా నాయక్, అజీమ్ పాషా జి లత, యు రాజు బి నాగరాజు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- నులి పురుగుల నివారణ మాత్రలు అందరికీ పంపిణీ చేయాలి... - పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం...**

**విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలి... - కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ లోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి) :** 01 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్లోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 01-19 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలనీ, విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే, మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి ఆల్బెండజోల్ మాత్ర వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కాగా, విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు తినే ముందు చేతులను చక్కగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల అనారోగ్యాలు దరిచేరుతాయని, దీంతో చదువుపై ఆసక్తి ఉండదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.. విద్యార్థులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, భోజనం చేసే ముందు కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పండ్లు కూరగాయలు కోసేముందు నీటితో శుభ్రంగా కడగాలని విద్యార్థులు తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఇతర వైద్య అధికారులు సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**మండలంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

**జమ్మికుంట, ఆగస్టు11 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణం తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి మంతెన హేమలత తెలిపారు. 44 ప్రభుత్వ పాఠశాలలు 56 అంగన్వాడీ కేంద్రాలు,17 ప్రైవేట్ పాఠశాలలు,4ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,3 ప్రైవేటు జూనియర్ కళాశాలలు,1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల,2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు.. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు.మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 18న వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,అడిదెలమోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ, కుసుమ కుమారి సదానందం వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**



**గోదావరిఖని , ఆగస్టు 11(ప్రజా జ్యోతి) :** బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసినా,నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలని రామగుండ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ఆదేశించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య పర్యవేక్షకులు,నీటి సరఫరా సిబ్బంది,మెప్మా సిబ్బంది,వార్డు అధికారులతో వేర్వేరుగా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రోడ్లు,కాలువలు,ఓపెన్ ప్లాట్ లలో చెత్త వేసి అపరిశుభ్రత కు కారణమవుతున్నవారి నుండి జరిమానా వసూలు చేయాలని అన్నారు.ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.మురుగు నీటి కాలువల్లో పూడిక తీత,స్ప్రే,ఫాగింగ్,ఆయిల్ బాల్స్ వేయడం వంటి అన్ని పనులు ప్రణాళికా బద్ధంగా నియమిత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు.ప్రతి స్వచ్ఛ ఆటో పూర్తి సామర్థ్యంతో రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని,వాహనాలన్నిటినీ మంచి కండిషన్ లో పని చేసేలా చూసుకోవాలని,ఆరోగ్య శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకొని జ్వరాలు ఎక్కువగా వస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం నీటి సరఫరా విభాగం సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పైప్ లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు.ప్రతి రోజు నిర్ణీత వేళల్లో ఒకే సమయానికి నీటి సరఫరా చేయాలని అన్నారు.ఒకే ఇంటికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించాలని,ప్రతి ఉపరితల ట్యాంక్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచి మొక్కలు నాటాలని అన్నారు.మెప్మా ఆర్ పి లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన నిరుపేద మహిళలకు గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు,సమాఖ్యలు ఏర్పాటు చేయాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.పి ఎం స్వ నిధి పథకం ద్వారా లబ్ధి చేకూర్చుటకు అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించాలని అన్నారు.రుణాలను రికవరీ చేయడంలో సహకరించి నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ శూన్యం చేయాలని అస్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను ప్రోత్సహించాలని అన్నారు.వార్డు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు,లైసెన్స్ రుసుము చెల్లించి సహకరించేలా వినియోగదారులను చైతన్య పరచాలని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ లో భాగంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సోమవారం రామ్ నగర్ లో పరిసరాల పరిశుభ్రత,తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు.డి ఆర్ సి సి,క%శీ%పోస్ట్ యార్డ్,డంపింగ్ యార్డ్ సందర్శించి అక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల ఏర్పాటుకై వినతిపత్రం



**కొడిమ్యాల,ఆగస్ట్ 11,(ప్రజాజ్యోతి):**మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు పైచదువులకు డిగ్రీ కళాశాలకు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి,శ్రీనివాస్,బుచ్చి రాములు,సాయి బాబా,శంకర్,గంగ వర్ధన్,గుంటుకు అంజి తదితరులు పాల్గొన్నారు.